క్లుప్తంగా

ఆహార ప్యాకెట్ల వితరణ



ఆహార ప్యాకెట్లు అందజేస్తున్న ఎస్‌ఐ జగన్

ఏర్పేడు: మండలంలోని వికృతమాల నీలాద్రి నిలయంలోని లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో మంగళవారం వృద్ధులు, వికలాంగులకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఏస్‌ఐ జగన్ ఆశ్రమంలోని సుమారు 40 వృద్ధులు, వికలాంగులకు ఆహార ప్యాకెట్లను వితరణగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే తిరుపతికి చెందిన రమేష్ కుమారుడు దీక్షిత్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేశారు. ట్రస్ట్ చైర్మన్ సాయిదమ్మ పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం



గుణశేఖర్, అబ్దుల్ సమద్

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : యూటీఎఫ్ శ్రీకాళహస్తి మండలశాఖను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడిగా గుణశేఖర్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ సమద్, గౌరవాధ్యక్షుడిగా యుగంధర్, సహాధ్యక్షులుగా చెంచు ప్రసన్న, నాదమునిరెడ్డి, కోశాధికారిగా సర్వేశ్వరరావు, సీపీఎస్ కన్వీనర్‌గా కాశినాయుడును ఎన్నుకున్నారు. మండల మహిళా కన్వీనర్‌గా పుష్పకిరణ్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్‌గా కోటేశ్వరరావు, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

నారాయణవనం: మండలంలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలని ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖలతో సమీక్ష అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో మండలంలో రికార్డు స్థాయిలో పనులను మంజూరు అయినట్లు తెలిపారు. 12 సచివాలయాల పరిధిలో రూ.20 లక్షల చొప్పున మంజూరైన నిధులతో పనులను పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏవో గుణశేఖర్, ఈవోపీఆర్డీ డాక్టర్ వేణయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



రేణిగుంట: మండలంలోని గాజుల మండ్యంకు చెందిన రాజశ్విదేవి తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అప్లైడ్ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్లు పి.సువర్ణలత దేవి, అప్పారావు పర్యవేక్షణలో 'ఎవాల్యేషన్ ఆఫ్ యాంటీ హైపర్ గ్లెసైమిక్ యాక్టివిటీ ఆఫ్ కమ్మెలినా బెంగాలెన్సిస్' అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించడంతో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, ఎంపీటీసీ సభ్యుడు జువ్వల ధనంజయరెడ్డి, గ్రామ పెద్దలు ఆమెను అభినందించారు.

లోన్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు

కేవీబీపురం: లోన్లు ఇవ్వకుండా స్థానిక నేతలు, అధికారులు అడ్డుకుంటున్నారని, ప్రశ్నిస్తే గ్రూపుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని మండలంలోని సదాశివాపురం దళితవాడ డ్వాక్రా మహిళలు మంగళవారం ఎంపీడీఓ రామచంద్రకు ఫిర్యాదు చేశారు. వివరాలు.. దళితవాడ గాంధీ ఎస్‌హెచ్‌జీ గ్రూపులో 10 మంది సభ్యులు 11 ఏళ్లుగా కొనసాగుతున్నారు. వీరు తీసుకున్న రుణం చెల్లించి నాలుగు నెలలు దాటింది.అప్పటి నుంచి లోను కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. స్థానిక నేత అదే గ్రూపులో తనకు సంబంధించిన ఇద్దరు నూతన మహిళలను చేర్చి పాత సభ్యులుగా చిత్రీకరించి రుణం పొందేందుకు ప్రయత్నాలు చేశారని, తాము ఒప్పుకోక పోవడంతో తమకు రుణాలు మంజూరు కాకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఏపీఎం మమతాను వివరణ కోరగా విషయం తన దృష్టికి వచ్చిందని, విచారించి బాధితులకు న్యాయం చేస్తా మని తెలిపారు.

కండలేరులో 11.142 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 11.142 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5 , మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతు న నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇంటి పట్టాల పంపిణీకి కసరత్తు

- పిచ్చాటూరు మండలంలో ఎమ్మెల్యే, జేసీ, ఆర్డీఓ పర్యటన
- ఎస్ఎస్‌బీపేటలో 196.82 ఎకరాలు, వేలూరులో 16.13 ఎకరాల పరిశీలన



వేలూరులో భూములను పరిశీలిస్తున్న జేసీ బాలాజీ, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ఎస్ఎస్‌బీ పేటలో పేదలకు ఇంటి పట్టాల పంపిణీపై ఎమ్మెల్యే ఆదిమూలంతో చర్చిస్తున్న జేసీ బాలాజీ

పిచ్చాటూరు: మండలంలోని ఎస్ఎస్‌బీ పేట, వేలూరులో పేదలకు ఇంటి పట్టాల పంపిణీకి కసరత్తు ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జేసీ డీకే బాలాజీ, ఆర్డీఓ రవికిరణ్ రెడ్డి మంగళవారం ఉదయం ఈ రెండు గ్రామాల్లో పర్యటించారు. తొలుత ఎస్ఎస్‌బీపేటకు చేరుకున్నారు. ఇల్లు లేని, భూమి లేని పేద దళితుల కోసం పంపిణీకి సిద్ధం చేసిన స్థలాన్ని వారు పరిశీలించారు. మొత్తం 196.82 ఎకరాలు ఉన్న ఈ స్థలంపై స్థానికంగా ఉన్న ఇద్దరు కోర్టుకు వెళ్లారని తహసీల్దార్ మధుసూదన్, స్థానిక ప్రజలు జేసీ బాలాజీ దృష్టికి తీసుకొచ్చారు. తమకు ఇంటి స్థలం లేదని, సుమారు 40 ఏళ్లుగా అధికారులను వేడుకుంటుంటే ఈ స్థలం కేటాయించేందుకు ముందుకొచ్చారని తెలిపారు. స్థానికంగా ఉన్న ఇద్దరు భూస్వాములు వాటిని అడ్డుకుని కోర్టులో స్టే తెచ్చారని వాపోయారు. కోర్టులో ఆధారాలు చూపి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తమకు ఇంటి పట్టాలు ఇప్పించాలని దళితులు విజ్ఞప్తి చేశారు. ఈ భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే సుమారు 550 కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వొచ్చని జేసీ బాలాజీకి ఎమ్మెల్యే ఆదిమూలం వివరించారు. స్పందించిన జేసీ కోర్టు స్టే ఫైల్‌ను తెప్పించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని దళితులకు ఆయన తెలిపారు.

గ్రావెల్ తరలింపుపై ఫిర్యాదు..

6లైన్ హైవే నిర్మాణానికి ఈ భూముల నుంచి గ్రావెల్‌ను తరలిస్తున్నారని దళితులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. నిబంధనల మేరకు 3 అడుగుల మేర మాత్రమే గ్రావెల్ తీయాల్సి ఉండగా, 15 అడుగుల మేర తీస్తున్నారని, పక్క రాష్ట్రమైన తమిళనాడుకు ఈ గ్రావెల్‌ను తరలిస్తున్నారని పేర్కొన్నారు. అక్కడే ఉన్న హైవే సిబ్బందిని జేసీ వివరణ కోరగా ప్రభుత్వ అనుమతి మేరకు ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు మాత్రమే గ్రావెల్‌ను వినియోగిస్తున్నామని తెలిపారు.

వేలూరులో భూ పంపిణీపై ఆరా

అక్కడ నుంచి వేలూరు దళితవాడ పొలిమేరల్లో ఉన్న 16.13 ఎకరాల భూమిని ఎమ్మెల్యే, జేసీ, ఆర్డీఓ పరిశీలించారు. ఈ భూమిని 21 మంది దళితులకు పంపిణీ చేసేందుకు అసైన్‌మెంట్ కమిటీలో పెట్టామన్నారు. ఈ భూమి మేత బీడు, గ్రామ కంఠంగా ఉండడం వల్ల పంచాయతీరాజ్ శాఖ అనుమతి ఇవ్వాల్సి ఉందని జేసీ తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అనుమతి కోరి పంపిణీకి చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదన్ రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేవీ చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్ మనోహర్, ఏసు, శేషన్, శేఖర్, సుబ్బు, మోహన్, ఆర్ముగం రెడ్డి, సూరిబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేదనారాయణస్వామి సేవలో తిరుపతి కలెక్టర్



సురుటుపల్లెలో కలెక్టర్ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు, చిత్రంలో ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేదనారాయణస్వామి ఆలయాన్ని మంగళవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారి శ్రీనివాసులు, ప్రధాన అర్చకులు నాగరాజు భట్టాచార్యులు, తహసీల్దారు ప్రసన్న కుమార్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

శ్రీపల్లికొండేశ్వరస్వామివారి ఆలయంలో..

నాగలాపురం మండలంలోని సురుటుపల్లె శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయాన్ని మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణరెడ్డి కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆలయ చైర్మెన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, ఈఓ కె.రామచంద్రారెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు,చిత్రపటం అందజేశారు. ఆలయ పాలక మండలి సభ్యులు జి.మునివేలు, ఎస్ఎం సురేష్, తహసీల్దార్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల సమాచారం అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ధనుంజయరెడ్డి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు ఎంతెంత నిల్వ ఉన్నయో రైతులకు తగిన సమాచారాన్ని అందించాలని జిల్లా వ్యవసాయాధికారి ధనుంజయరెడ్డి ఆదేశించారు. తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి, చిన్నసింగమాల, తంగేళ్లపాళెం, చిట్టత్తూరు రైతు భరోసా కేంద్రాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకులు ఎరువుల విక్రయాల్లో తగిన లక్ష్యాలను సాధించలేక పోవడంపై వివరాలు ఆరా తీశారు. రబీ సీజన్‌లో వర్షపాతం 54 పాయింట్లు తక్కువగా ఉండడం, పలు పంచాయతీల్లో రైతులు ఇంకా నార్లు పోసుకుంటుండడం కారణంగా ఎరువుల విక్రయాలు కాస్త తగ్గినట్లు వ్యవసాయాధికారులు వివరించారు. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి స్పందిస్తూ రైతులకు తగిన అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉన్న ఎరువులను వినియోగించుకునేలా లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్‌రెడ్డి, ఏవో సురేంద్రరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని బుచ్చినాయుడుకండ్రిగ, కాటూరు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు రెండవ విడత పనులను మంగళవారం మండల విద్యాశాఖాధికారి రవీంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు మొదటి విడతలో 27 పాఠశాలల్లో రూ.5 కోట్లతో పనులను పూర్తి చేశామని తెలిపారు. రెండవ విడత విడత రూ.6 కోట్లతో 22 పాఠశాల్లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నాడు-నేడు పనులతో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయని పేర్కొన్నారు. నాణ్యతగా, త్వరతగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

పేదల అభ్యున్నతికి జగనన్నే రావాలి

నారాయణవనం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయం-2 వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ బడుగు, బలహీన వర్గాలను ఓట్ల కోసమే వాడుకునేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి.. ఆ తరువాత అమలు చేయకుండా విస్మరించిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రతి హామీని అమలు చేసి చూపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. వైఎస్సార్ సీపీ పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని చెప్పారు. అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అయినట్లు తెలిపారు. పేదలకు మరింత మంచి జరగాలంటే రానున్న ఎన్నికల్లోనూ ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ డిజిటల్ బోర్డ్‌ను ఆవిష్కరించారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏవో గుణశేఖర్, ఈవోపీఆర్డీ వేణయ్య, పంచాయతీ కార్యదర్శి షణ్ముగం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారకాయలు, నాయకులు ఏకాంబరం, అన్నాదొరై, చిన్నదొరై, గురుస్వామి, ఎంపీటీసీ సభ్యులు రాధామోహన్, పార్వతి, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప పాల్గొన్నారు.

మంచి జరగాలంటే జగనన్నే సీఎం కావాలి

పిచ్చాటూరు: రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతిరాజు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం మండలంలోని రామాపురం సచివాలయ పరిధిలో ।ఏపీకి జగనే ఎందుకు కావాలంటే। కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురం సచివాలయ పరిధిలో ఈ నాలుగున్నర ఏళ్లలో సంక్షేమానికి, అభివృద్ధికి రూ.19 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. అనంతరం మానమ్మకం నువ్వే జగన్ కిట్‌లను పంపిణీ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ అన్నాదురై, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, నాయకులు సూరిబాబు రెడ్డి, విశ్వనాథం, మోహన్, ఆర్ముగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికి జగనన్నే రావాలి

ఏర్పేడు: రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎండీపుత్తూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ముందు జెండా ఆవిష్కరణ చేసి, వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై చేకూరిన లబ్ధిని వివరించి, కరపత్రాలు అందజేశారు. రాత్రి పల్లె నిద్ర చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, సర్పంచ్ మోహనప్రియ, వైస్ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, నాయకులు రవిరెడ్డి, రామయ్య ఆచారి, కరీముల్లా, గురవారెడ్డి, దామోధరంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు జగనన్నకే సాధ్యం

నాగలాపురం: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పీటీసీ సభ్యురాలు సుమతి తెలిపారు. మండలంలోని కడివేడు సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఎంపీడీఓ పీకేఎం బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ భాస్కర్ రాజు, ఎంపీటీసీ సభ్యుడు రవి కుమార్, సోషల్ మీడియా ప్రతినిధి ఈశ్వర్, వైద్యాధికారి విజయ్‌కుమార్, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలేష్, నాయకులు కులశేఖర్ రెడ్డి, దేశన్ పాల్గొన్నారు.

పేదల గుండెల్లో కొలువైన సీఎం జగనన్న

సత్యవేడు: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని అల్లపుగుంట సర్పంచ్ మునస్వామి, ఎంపీటీసీ సభ్యురాలు ధనలక్ష్మి అన్నారు. మంగళవారం కన్నావరం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ వి. జయంతి(కన్నావరం), నోడల్ అధికారిముని రవికుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను ఆశీర్వదించండి

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పాలనను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు ఆరణి విద్యానాథరెడ్డి కోరారు. నీర్పాకోట సచివాలయం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, వలంటీర్లు, గృహసారథులతో కలసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో విప్లవాత్మక అభివృద్ధి జరుగుతోందని, భావితరాల బంగారు భవితకు పునాది వేసే దిశగా అడుగులు వేస్తున్నారని, ఆయన మళ్లీ సీఎం అయ్యేలా అందరూ దీవించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మణినాయుడు, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, సుందర్‌రెడ్డి, బాబురెడ్డి, ఇమామ్‌బాషా, మునిరాజా, తులసి, జయేంద్ర, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే రావాలి

వరదయ్యపాళెం: సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కడూరు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన రూ. 27.60 కోట్లు లబ్ధికి సంబంధించి ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, దేవాంగ సంక్షేమ సంఘం డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ నందయ్య, సురుటుపల్లి ట్రస్టు బోర్డు మెంబర్ నానిరెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నవరత్న పథకాలతో పేదల అభ్యున్నతి

రేణిగుంట: పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలు దోహదం చేస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్ అన్నారు. మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాలుగన్నరేళ్లలో రాష్ట్రంలో పేదరికమే కొలమానంగా సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా తలుపుతట్టి ఇంటికే చేరుతున్నాయన్నారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. తారకరామానగర్‌లో రూ.25 కోట్లతో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



ఏర్పేడు: పథకాల బోర్డును ప్రారంభిస్తున్న కిషోర్‌రెడ్డి



నారాయణవనం: పార్టీ జెండా ఆవిష్కరణ



పిచ్చాటూరు: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



నాగలాపురం: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



సత్యవేడు : పథకాల బోర్డు ఆవిష్కరణ



వరదయ్యపాళెం : జెండా ఆవిష్కరణ



బీఎన్‌కండ్రిగ : నీర్పాకోటలో కరపత్రాల పంపిణీ

వైభవంగా కుంభాభిషేకం



చిత్రపటాల ఊరేగింపు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆర్.అనంతాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీఅలమేలు మంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన చిత్రపటాల ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవాలు మంగళవారంతో వైభవంగా పరిసమాప్తమయ్యాయి. మూడు రోజులుగా పూజారి సుధాకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయం పైభాగంలో కలశాలను ఏర్పాటు విశేష ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం శ్రీఅలమేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాలకు విశేష పూజలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణోత్సవం, గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

వైద్యులకు, ప్రజలకు వారధిగా ఐఎంఏ



జనార్ధన్

రేణిగుంట: వైద్యులకు ప్రజలకు వారధిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉంటుందని తిరుపతి జిల్లా శాఖ నూతన అధ్యక్షుడు రేణిగుంటకు చెందిన డాక్టర్, వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ అధినేత జనార్దన్ అన్నారు. మంగళవారం రేణిగుంట వెంకటేశ్వర నర్సింగ్ హోంలో ఆయనను ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియస్ రాజు, వైఎస్సార్ సీపీ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు రఫీ ఉల్లా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి శాఖలో రెండు వేలమంది ఉన్న డాక్టర్లలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనకు పదవి రావడానికి కారకులైన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఐఎంఏ నేషనల్ అధ్యక్షుడు శ్రీహరి, మున్సిపల్ హెల్త్ అధికారి హరికృష్ణ, నేషనల్ కౌన్సెలింగ్ అకాడమీ చైర్మెన్ రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మారు మూల గిరిజన కాలనీలలో వైద్య అవగాహన సదుస్సులు నిర్వహిస్తామన్నారు.

అంబులెన్స్ అందుబాటులో ఉంచండి



డిప్యూటీ ఈఓ వెంకటసుబ్బయ్యకు వినతి పత్రం సమర్పిస్తున్న హరీష్‌రెడ్డి

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో మహా ప్రస్థానం కోసం అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, రాష్ట్ర ఫుడ్ అండ్ సేఫ్టీ హెల్త్ కో ఆర్డినేటర్ హరీష్ రెడ్డి కోరారు. ప్రాంతీయ ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ లేకపోవడంతో పేదలు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఎవరైనా పేదలు తుదిశ్వాస విడిస్తే ప్రైవేటు అంబులెన్స్ వారు వేలాది రూపాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. పేదల పరిస్థితిని మానవత్వంతో అర్థం చేసుకుని అధికారులు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈమేరకు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కోటి, భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరవ కాలువల మరమ్మతులు చేపట్టండి



చెరువులో నిలబడి రైతుల నిరసన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కరకంబట్టు చెరువుకు నీరందించే వరవ కాలువలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు మంగళవారం నిరసన తెలిపారు. రైతులు మాట్లాడుతూ కాలువలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో చెరువులోకి చుక్కనీరు రావడంలేదని తెలిపారు. దీంతో పంటలు సాగు చేయలేక బీడుగా వదలి వేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుగంగ బ్రాంచి కాలువ లేకపోవడంతో చెరువుకు గంగనీరు రావడం లేదన్నారు. చెరువు చెట్టు, పుట్టలతో నిండిపోయి ఉందని తెలిపారు. ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి వరవ కాలువలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

ఆలయానికి స్ట్రెచర్ అందజేత



చైర్మన్ శ్రీనివాసులుకు స్ట్రెచర్ అందజేస్తున్న దాతలు

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టణానికి చెందిన శ్రీమెగా మెడీ సీడ్స్ నిర్వాహకులు మంగ ళవారం స్ట్రైచర్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొండూరు నంద, మునిరెడ్డి, కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు సందర్శిస్తుంటారని పేర్కొన్నారు. భక్తులకు అత్యవసర సమయంలో వినియోగించు కునేందుకు వీలుగా స్ట్రైచర్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు సునీత, రమాప్రభ, స్థానిక నాయకులు భాస్కర్ ముదిరాజ్, బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.